# ఏపీ టెట్ పేపర్ 2 మాదిరి ప్రశ్నాపత్రం 2

## సోషల్ స్టడీస్

సమయం: 150 ని॥ ప్రశ్నలు : 150 మార్కులు : 150

### శిశువికాసం – పెడగాజీ

1. మన భాషలన్నీ జన్య రీత్యా నిర్ధారించిన కార్యక్రమం విస్తరించడం వల్లే రూపొందాయని చెప్పింది?
   1) కార్ల్ రోజర్స్ 2) చోమ్‌స్కీ 3) వైగోట్ స్కీ 4) బ్లూమ్ ఫీల్డ్

2. చలనాత్మక రంగంలో అభివృద్ధి కనిపించే దశ?
   1) శైశవ దశ 2) బాల్యదశ
   3) కౌమార దశ 4) ఏదీకాదు

3. కింది వాటిలో చికాగో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ రూపొందించిన ప్రణాళిక?
   1) గాలి 2) డాల్టన్ 3) వెన్నెట్కా 4) మోరిషన్

4. కింది వాటిలో సరికాని దాన్ని గుర్తించండి?
   1) G కారకం ప్రజ్ఞను నిర్ధారిస్తుంది 2) G కారకం అభ్యసన అభిరుచుల వల్ల వస్తుంది
   3) I = G+S 4) $S = S_1+S_2+S_3 ........ S_3$

5. వాస్తవిక సూత్రం ఆధారంగా పని చేసేది?
   1) ఇడ్ 2) ఇగో 3) సూపర్ ఇగో 4) ఏదీకాదు

6. విక్కీకి స్కూల్‌కి వెళితే టీచర్ కొడుతుందని భయం, ఇంట్లో ఉంటే అమ్మ తిడుతుందని భయం ఈ రెండింటిలో దేన్ని ఎంచుకోవాలో తేల్చుకోకపోవటం
   1) ఉపగమ ఉపగమ సంఘర్షణ 2) పరిహార పరిహార సంఘర్షణ
   3) ఉపగమ పరిహార సంఘర్షణ 4) ద్వి ఉపగమ పరిహార సంఘర్షణ

7. సాంఘిక మితి సాధనాన్ని రూపొందించిన శాస్త్రవేత్త?
   1) జె.ఎల్. మెరినో 2) కార్ల్ రోజర్స్ 3) డాల్టన్ 4) మాంటిస్సోరి

8. కింది వాటిలో ఏది పరిసర కారకం?
   1) కుటుంబం 2) మూర్తిమత్వం 3) ప్రజ్ఞ 4) స్మృతి



www.sakshieducation.com

**9. అభ్యసనాన్ని ప్రభావితం చేసే కుటుంబ కారకాలకు సంబంధించింది?**

1) వెలితిలేని బాల్యాన్ని అందించే కుటుంబం విద్యార్థికి ఒక వరం.
2) తల్లిదండ్రులు పిల్లల విద్య విషయంలో ఆసక్తి, ఉత్సుకత చూపించాలి.
3) పిల్లలపై ఉపయోగించే సాంఘికీకరణ పద్ధతులు అభ్యసనాన్ని ప్రభావితం చేస్తాయి.
4) పైవన్నీ

**10. అభ్యాస నియమం విద్యా విషయక ప్రాధాన్యానికి సంబంధించిన అంశం?**

1) బోధించిన అంశం అవగాహన చేసుకోడానికి, అభ్యాసం చేయడానికి వీలు కల్పించాలి.
2) అభ్యసించిన విషయాన్ని ప్రాధాన్యతకు అనుగుణంగా పునఃస్మరణ చేసుకునే అవకాశాలు కల్పించాలి.
3) అభ్యసించిన విషయంపై మౌఖికంగా ప్రశ్నలడిగి, దాని మీద ఆధారపడిన తరువాత అంశం బోధించాలి.
4) పైవన్నీ

**11. 'పలకపై దిద్దడానికి రాసిన అక్షరాలు ఉద్దీపన అయితే వాటిని చూసి దిద్ది అభ్యసించడానికి బదులు పలకకు ఉన్న పూసలతో ఆడటం'. ఇతర విషయాలపై ప్రతిస్పందన చూపించడం ఈ సూత్రాన్ని తెలుపుతుంది.**

1) సంబంధిత సూత్రం
2) సామీప్యత సూత్రం
3) బహుళ ప్రతిస్పందన సూత్రం
4) సాదృశ్య నియమం

**12. ప్రవర్తనా సమస్యలను (రాత్రిపూట పడక తడపటం) దీని ద్వారా వీలైనంత స్థాయిలో తొలగించొచ్చు?**

1) నిబంధిత అభ్యసనం
2) శాస్త్రీయ అభ్యసనం
3) అంతర్దృష్టి అభ్యసనం
4) నిగూఢ అభ్యసనం

**13. పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని భావించే వ్యక్తి ఇంట్లోనైనా, ఆఫీసులోనైనా పరిసరాలను శుభ్రంగా ఉంచటం దీనికి ఉదాహరణ**

1) ఆదర్శాల సిద్ధాంతం
2) సాధారణీకరణ సిద్ధాంతం
3) సమరూప అంశాల సిద్ధాంతం
4) సమగ్ర ఆకృతి సిద్ధాంతం

**14. ప్రజాస్వామ్య దేశాల్లో బోధన**

1) సమాజ కేంద్రీకృతం
2) విషయ కేంద్రీకృతం
3) విద్యార్థి కేంద్రీకృతం
4) ఉపాధ్యాయ కేంద్రీకృతం

**15. 'ప్రతి వ్యక్తికి ఒక మానసిక స్థాయికి ఎదిగే శక్తి ఉంటుంది. అంతకుమించి ఎదగలేడు. అయితే అంతకంటే ఎక్కువ స్థాయి వ్యక్తి/వ్యక్తుల సహకారంతో తన పరిధికి మించి ఎదగగలుగుతాడు' అని**

www.sakshieducation.com

చెప్పింది?

1) చోమ్‌స్కీ　2) వైగోట్ స్కీ　3) పియాజే　74) కార్ల్‌రోజర్స్

16. బుద్ధిమాంద్యుల విద్యా ప్రణాళికలోని విద్యా విషయ సూత్రాలేవి?

1) గుర్తుంచుకోవడం
2) అభ్యసనా జ్ఞాపకశక్తి పెంపు
3) బహుమతులు ప్రయోగాత్మకం
4) పైవన్నీ

17. బుద్ధిమాంద్యుల ప్రమేయ కార్యక్రమాల సోపానాల దిశలోని కార్య విశ్లేషణ ప్రయోజనం?

1) ఏం బోధించాలి
2) ఎలా బోధించాలి
3) ఎప్పుడు బోధించాలి
4) ఏదీకాదు

18. అసాధారణ మేధాశక్తి విద్యా విషయాల్లో అపురూపమైన అభిరుచి, సమాజవృద్ధికి తమ విశేష కౌశలాలను వినియోగించేవారు ప్రతిభావంతులు అని నిర్వచించింది?

1) టెర్మన్　2) బెంట్లి　3) మార్టన్స్　4) మార్‌లాండ్

19. ప్రాజెక్టు పద్ధతిని విద్యారంగంలో ప్రవేశపెట్టాలని సూచించింది?

1) జె. స్టీవెన్‌సన్
2) హెచ్. కిల్ పాట్రిక్
3) జాన్ డ్యూయి
4) బల్లార్డ్

20. కింది వాటిలో సామూహిక సమన్వయానికి ప్రాధాన్యాన్నిచ్చిన పద్ధతి?

1) ప్రాజెక్టు　2) అన్వేషణ　3) క్రీడా　4) ఉపన్యాస

21. కింది వాటిలో సరికాని దాన్ని గుర్తించండి?

1) నిగమనాత్మక పద్ధతిలో సమయం పొదుపు అవుతుంది.
2) నిగమనాత్మక, ఆగమనాత్మక పద్ధతుల్లోని లోపాలను తొలగించడానికి వాటిని ఒకదానితో ఒకటి జోడించాలి
3) అభ్యాసంలో ఈ రెండిటిలో ఏదో ఒకటే ఉండాలి
4) ఆగమనాత్మక పద్ధతిలో పరిశీలన, నిగమనాత్మక పద్ధతిలో స్మృతి అవసరం

22. ఈ పద్ధతిలో ఒకే పాఠ్యాంశాన్ని కొన్ని సంవత్సరాల పాటు బోధిస్తారు?

1) ఏకకేంద్ర పద్ధతి
2) శీర్షిక కేంద్ర పద్ధతి
3) అంశ కేంద్ర పద్ధతి
4) సర్పిల కేంద్ర పద్ధతి

23.' కెరీర్' అంటే

1) బాటసారి
2) పరిగెత్తే దూరం
3) పరిగెత్తే దారి/ పందెపు బాట
4) పరిగెత్తే దారి/ విజయాన్ని చేరుకోవడం

24. ఒక జట్టు విజయం సాధించాలంటే.....

1) జట్టు సభ్యులందరూ కాక, కొందరు కృషిచేస్తే చాలు
2) జట్టు సభ్యులందరూ సమిష్టిగా కృషి చేయాలి
3) జట్టు సభ్యుల్లో ఎవరికి తోచిన పని వారు చేయాలి
4) జట్టు సభ్యుల్లో గ్రూపులుండాలి

25. ఎప్పటికప్పుడు ఏర్పడే సమూహం ఏది?

1) వ్యవస్థీకృత సమూహం
2) అవ్యవస్థీకృత సమూహం
3) నియత సమూహం
4) గుంపు

26. ఒక విద్యార్థి తనకు ఇష్టమైన ఇంజనీరింగ్ కోర్సుగాని, మెడిసిన్ గాని అభ్యసించాలనుకుంటాడు. అయితే ఆ విద్యార్థికి అవసరమైన మార్గదర్శకత్వం?

1) విద్యావిషయక మార్గదర్శకత్వం
2) ఔద్యోగిక మార్గదర్శకత్వం
3) వ్యక్తిగత మార్గదర్శకత్వం
4) సమూహ మార్గదర్శకత్వం

27. కింది వాటిలో మాపనోపకరణం

1) పరీక్ష
2) మూల్యాంకనం
3) నిరంతర మూల్యాంకనం
4) సమగ్ర మూల్యాంకనం

28. అభ్యాసి, అభ్యసనంపై మనకున్న అభిప్రాయాలను మార్చుకోవాలి అని తెలిపిన NCF అధ్యాయం

1) 1
2) 2
3) 3
4) 5

29. మామిడి : ఫలం : గులాబి : ------- ఈ ప్రశ్న

1) జతపరిచే ప్రశ్న
2) ఏకాంతర ప్రశ్న
3) సాదృశ్య ప్రశ్న
4) సమాంతర ప్రశ్న

30. ఏ రోజును ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది బాలల హక్కుల పరిరక్షణ దినంగా జరుపుకుంటారు?

1) నవంబర్ 20
2) నవంబర్ 14
3) డిసెంబర్ 10
4) మే 10

www.sakshieducation.com

# తెలుగు (కంటెంట్)

## ప్రశ్నలు (31-34)

విద్య నిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి విద్యగురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్య సాటి ధనంబు లేదెలన్
విద్య నృపాల పూజితము విద్య నెఱుంగని వాడు మర్త్యుడే

**31. మానవుడు రహస్యంగా దాచుకున్న ధనం ఏది?**

1) కీర్తి 2) సంపద 3) విద్య 4) మనసు

**32. విద్య ఎవరికి అందం**

1) స్నేహితులకు 2) మానవులకు 3) పురుషులకు 4) స్త్రీలకు

**33. విద్య ఎక్కడ బంధువు**

1) విద్యాలయంలో 2) విదేశాలలో
3) ఇంట్లో 4) సమాజంలో

**34. పై పద్యంలో విద్యలేనివాడు ఎవరని కవి భావించాడు?**

1) మనిషికాదు 2) పశువు 3) గొడ్డు 4) మనిషి

## ప్రశ్నలు (35-38)

ఉత్తర భారతదేశంలోని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కార్గిల్ ఒక జిల్లా. దీన్ని భారతదేశానికి, పాకిస్థాన్‌కు సరిహద్దు ప్రాంతంలో ఉన్న ముఖ్యపట్టణంగా పేర్కొంటారు. కార్గిల్ యుద్ధం భారత్ – పాక్‌ల మధ్య జరిగింది. భారతదేశంలో అక్రమంగా చొరబడి అల్లకల్లోలం సృష్టించడానికి పాక్ కిరాయి సైనికులను నియమించింది.

ఈ దురాక్రమణదారులు 'తోలోలింగ్', 'టైగర్ హిల్' వంటి ప్రసిద్ధ పర్వతాలకు నిలయమైన ద్రాస్ ప్రాంతాన్ని ఎంచుకొన్నారు. సాధారణంగా చలికాలంలో ఇక్కడ భారత్ సైనికులు కాపలాను తక్కువ స్థాయికి పరిమితం చేస్తారు. ఇలా కాపలా తక్కువగా ఉన్న సమయంలో పాక్ సైనికులు తమకు తగిన ఏర్పాట్లన్నీ సిద్ధం చేసుకొని యుద్ధానికి తలపడ్డారు.

ఈ పోరాటంలో భారత సైనికులు, సైనికాధికారులు అత్యంత ధైర్య సాహసాలను ప్రదర్శించారు. కొన్ని వందలమంది ప్రాణాలు కోల్పోయారు. అనేక వందలమంది క్షతగాత్రులయ్యారు. కిరాయి హంతకులు ముందుగానే మన సైన్యం దాడులను ఊహించి మందుపాతర్లను సైతం మంచుకొండల్లో అమర్చి మనవారికి తీవ్రనష్టం కలిగించారు. అయినప్పటికీ మనసైన్యం వీరోచితంగా పోరాడి వారిని భారతదేశ సరిహద్దు ప్రాంతాల నుంచి తరిమికొట్టడంలో అపూర్వ విజయం సాధించింది.

మన సైన్యానికి అండగా ప్రజలంతా సమైక్యంగా నిలిచారు. అన్ని వర్గాల వారు సంపూర్ణంగా సహకరించారు. 'మేరా భారత్ మహాన్' అనే నినాదాన్ని భారత ప్రజలు మరొక్కసారి గుర్తు తెచ్చుకోవడానికి కార్గిల్ పోరాటం తోడ్పడింది. ఇది ఇలా ఉంటే అసలే అంతంత మాత్రంగా ఉన్న మన ఆర్థిక వ్యవస్థకు కార్గిల్ పోరాటం ఒక రకంగా దెబ్బేనని చెప్పవచ్చు.

35. కార్గిల్ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
   1) అస్సాం  2) హిమాచల్ ప్రదేశ్
   3) జమ్మూ కాశ్మీర్  4) ఉత్తరప్రదేశ్

36. కార్గిల్ ప్రాంతం ఏఏ దేశాలకు సరిహద్దుగా ఉంది?
   1) ఇండియా – పాకిస్థాన్  2) ఇండియా – ఆఫ్ఘనిస్థాన్
   3) ఇండియా – భూటాన్  4) ఇండియా – చైనా

37. కార్గిల్ యుద్ధానికి కారణం
   1) భారత్ సరిహద్దులోకి చైనా సైనికులు చొచ్చుకొని రావటం
   2) భారత్ సరిహద్దులోకి పాకిస్థాన్ సైనికులు చొచ్చుకొని రావటం
   3) పాక్ సరిహద్దులోకి భారత్ సైన్యం రావడం
   4) ఏదీకాదు

38. పాక్ దురాక్రమణ దారులు ఏ ప్రాంతాన్ని ఎంచుకున్నారు?
   1) తోలోలింగ్  2) టైగర్ హిల్  3) ద్రాస్  4) పైవన్నీ

39. 'ఉర్వీశ్వరుడు'కు పర్యాయ పదం కానిది?
   1) భూపాలుడు  2) రాజు  3) భూవిభుడు  4) విశ్వంభరుడు

40. 'సుధ'కు నేయి, పాలు, నీరు నానార్థాలు. కింది వాటిలో మరో నానార్థం ఏది?
   1) సున్నం  2) క్షీరం  3) అమృతం  4) ఉదకం

41. సుధలో తయారైంది?
   1) సుధజం  2) సౌధం  3) సుధామం  4) స్వర్గం

42. 'సత్యం'కు వికృత పదం?
   1) సత్యం  2) సంతసం  3) సందప  4) సత్తువ

43. కింది వాటిలో ద్విత్వాక్షరం ఏది?
   1) స్మ  2) యం  3) క్క  4) రా

44. 'గలం' అంటే
1) ∪|  2) |∪  3) ∪||  4) ∪|∪

45. కమత+ ఇంద్ర – ఏ సంధి?
1) సవర్ణ  2) గుణ  3) వృద్ధి  4) విసర్గ

46. కింది వాటిలో విశేషణ పూర్వపద కర్మధారయం ఏది?
1) అరుణరత్న ప్రభలు  2) భూవిభుడు  3) రత్న ప్రభలు  4) ఏదీకాదు

47. కష్టాల్లో ఉన్న అన్నదమ్ములను ఈ విధంగా ఉండాలంటారు?
1) తోడునీడ  2) పాలు పెరుగు  3) ఈడు జోడు  4) పైవన్నీ

48. సంయుక్త వాక్యాలు ఏ భాషలో సర్వసాధారణంగా ఉంటాయి?
1) తెలుగు  2) ఇంగ్లీషు  3) హిందీ  4) సంస్కృతం

49. కింది వాటిలో అంతస్థములు అంటే
1) ఆ, ఈ, స  2) ఏ, ఓ, ఆర్  3) య, వ, ర, ల  4) య, వ, ర

50. 'దావాగ్ని అడవుల్లో ఉండేదే' – ఇందులోని అలంకారం?
1) రూపకం  2) ఉపమ  3) సందేహం  4) ఉత్ప్రేక్ష

51. ఉపవాక్యాలు ప్రధాన వాక్యంలో కలిసేటపుడు ఉపవాక్యంలోని సమాపక క్రియలు ఎలా మారతాయి?
1) సమక్రియలు  2) అసమాపక క్రియలు
3) చేదర్థక క్రియలు  4) అన్యర్థక క్రియలు

52. 'ద్వంద్వం' అనే పదానికి వ్యతిరేక పదం?
1) అద్వంద్వం  2) బహుపద ద్వంద్వం
3) నిద్వంద్వం  4) నిర్ద్వందం

53. ప్రతి పనీ, మాటలోను సహాయం చేయడం?
1) చేదోడు వాదోడుగా ఉండటం  2) సహకరించటం
3) సంరక్షించటం  4) ఏదీకాదు

54. 'ఆమె అందగత్తె' ఇందులో లోపించినవి?
1) కర్త  2) కర్మ  3) క్రియ  4) 2, 3

## తెలుగు (మెథడాలజీ)

**55. మాతృభాష అంటే.......**

1) తల్లి ఒడిలో నేర్చుకుంది
2) అప్రయత్నంగా నేర్చుకుంది
3) తల్లి నేర్చుకున్న భాష
4) ప్రయత్న పూర్వకంగా నేర్చుకుంది

**56. 'పరభాషా మాధ్యమంలో విద్యా బోధన సోపానాలు లేని సౌధం వంటిది' అని అన్నది ఎవరు?**

1) గాంధీ
2) వివేకానంద
3) ఠాగూర్
4) మాక్స్ ముల్లర్

**57. వ్యవహారిక భాష ఉద్యమానికి కృషి చేసినవారు?**

1) టంగుటూరి ప్రకాశం
2) బూర్గుల శివరామకృష్ణ
3) గిడుగు రామ్మూర్తి
4) సురవరం ప్రతాప్ రెడ్డి

**58. ఒక రచనలో భాషను ఉపయోగించే నేర్పును ఇలా అంటారు?**

1) అనుసరణ
2) సృజన
3) శైలి
4) అనుకరణ

**59. చిన్న తరగతులకు అక్షరాల సైజు ఎంత ఉండాలి?**

1) 20 పాయింట్లు
2) 30 పాయింట్లు
3) 40 పాయింట్లు
4) 50 పాయింట్లు

**60. ఈ పద్ధతిలో ఉపాధ్యాయుడు చురుకుగాను, విద్యార్థులు స్తబ్దంగా ఉంటారు?**

1) ఖండ పద్ధతి
2) పూర్ణ పద్ధతి
3) ప్రతిపదార్థ పద్ధతి
4) తాత్పర్య పద్ధతి

## English (Content)

**(61-65) Read the passage carefully to answer the questions.**

The word Volcano came from latin name Volcanus. Vulcanus was the Roman God of fire, and romans believed that a volcano on the island of volcunus was the home as well as the work place of vulcan. They thought a fire was burning inside the volcano and that vulcan worked at the fire, making horse shoes. Actually, there is no fire inside the volcano. What is inside the volcano is red-hot lava coming from deep with in the earth.

**61. The word Volcano came from —— word**

1) Latin
2) Greek
3) French
4) Italian

www.sakshieducation.com

**62. Who was the Roman god of fire?**

1) Volcanus 2) Valcano
3) Vulcanus 4) Vulkanus

**63. What was the belief of Romans?**

1) Volcano was the fire place of fire god.
2) Vulcanus was the fire place and working place of vulcan.
3) There was no real fire under the volcano.
4) The fire comes under the layers of the earth.

**64. Who was Vulcanus?**

1) Fire God of Greeks 2) Volcano god of Greeks
3) Fire god of Romans 4) Horse shoe maker of Greeks

**65. What is lava, actually?**

1) Liquid made by Valcanus
2) A liquid created by Volcano
3) A red-hot fluid comes from the deeper layers of the earth
4) All of the above

**66. Consider it ________ honour to meet you. (Choose the correct article)**

1) a 2) an 3) the 4) no article

**67. The price of ——— gold went up. ( Choose the correct article)**

1) a 2) an 3) the 4) no article

**68. He is jealous —— his friends success. ( Choose the correct preposition)**

1) on 2) from 3) to 4) in

**69. She listened to his speech —— the radio. ( Choose the correct preposition)**

1) on 2) from 3) to 4) in

**70. What is the antonym of "Transparent"**

1) Obvious 2) Lucid 3) Glossy 4) Turbid

**71. What is the synonym of "Dissent"**

1) Consent 2) Ascent 3) Differ 4) Approve

www.sakshieducation.com

**72. which language is used for friends**

1) Formal 2) Informal 3) Personal 4) Impersonal

**73. "Colloquial" language is used to**

1) The editor 2) The officials

3) Friends 4) Business letters

**74. Which subsription friend is (used to) correct?**

1) Your sincere friend 2) Yours sincere friend

3) Your's sincere friends 4) yours sincere's friend

**75. Which salutation is used in official letters**

1) Sir 2) Dear sir

3) Dear sir's 4) My dear sir

**76. Find the correctly spelt word.**

1) Disipline 2) Desipline

3) Descipline 4) Discipline

**77. 'Do you write good hand' the teacher said. ( change into indirect speech )**

1) The teacher asked whether I wrote good hand.

2) The teather questioned him whether I wrote good hand.

3) The teacher told me about my good hand.

4) The teacher ordered me whether I write good hand.

**78. They asked me many questions. (change to passive voice)**

1) We asked them many questions 2) I was asked many questions by them

3) They were asked many questions by me 4) They are asked many questions by me

**79. He is poor. He does not complain. (Change into compound sentence)**

1) He is poor but doesn't complain. 2) He is poor so that he does not complain.

3) As he is poor he does not complain. 4) Inspite he is poor he does not complain.

**80. He -------- out an hour earlier. (select suitable tense from)**

1) went 2) has gone 3) had gone 4) is going

www.sakshieducation.com

**81. If you are averse ---------- hard work, you cannot succed in life**

1) to 2) for 3) with 4) in

**82. The king said to old man "Who is the happiest man on the earth".**

**(Choose into speech indirect)**

1) The king told the old man who were the happiest man on the earth.

2) The king ordered the old man who is the happiest man on the earth.

3) The king asked the old man who is the happiest man on the earth.

4) The king advised old man who is the happiest.

**83. The constable noticed a man throwing a stone**

**(Convert into passive voice)**

1) A man was noticed throwing a stone.

2) A man was noticed by the constable throwing a stone.

3) A man was noticed throwing a stone to the constable.

4) A stone was throwing a man noticed by the constable.

**84. If you are averse --------- hard work, you cannot succed in life.**

**(Choose correct preposition)**

1) in 2) on 3) for 4) to

## English (Methodology)

**85. While developing the skills of speaking among your students**

1) Do not make them speak freely on any topic of interest to them.

2) Do not stop them while they are speaking.

3) Do not allow them a speak to one another in the class.

4) Correct them while they are speaking.

**86. If you want to develop good handwriting among your students do not insists on**

1) penhold 2) direction and number of strokes

3) consistent slant 4) fast writing

**87. Dr. west's new method emphasises on**

1) Reading skills 2) Listening skills

3) Speaking skills 4) Writing skills

www.sakshieducation.com

**88. which one of the following is a bad reading habit?**

1) Going back to the first point again while reading.

2) Reading easily, smoothly and fluenty.

3) Reading fast moving the eyes along the line in a seried of short jerks.

4) Making note of important and relevent points as he reads.

**89. An example of a compound word is**

1) Unfair 2) Impossibility

3) Gentleness 4) Caretaker

**90. To teach correct pronunciation, a teacher should**

i) himself cultivate and develop a good model of Spoken English

ii) be able to compare English sounds with those of the mother tongue

Which of the following do you think is correct?

1) Only (i) is correct 2) Only (ii) is correct

3) both (i) & (ii) are correct 4) neighter (i) nor (ii) is correct

## సోషల్ (కంటెంట్)

**91. 0 డిగ్రీల అక్షాంశాన్ని ఈ విధంగా పిలుస్తారు?**

1) కర్కటక రేఖ 2) మకర రేఖ 3) భూమధ్యరేఖ 4) ఆర్కిటిక్ రేఖ

**92. కింద తెలిపిన వాటిలో ఏ పర్వతాలు వికోషీకరణం వల్ల ఏర్పడతాయి?**

1) ముడుత పర్వతాలు 2) ఖండ పర్వతాలు

3) అవశిష్ట పర్వతాలు 4) అగ్ని పర్వతాలు

**93. 'క్రిసెండమ్' అంటే ?**

ఎ) ముస్లిం ప్రపంచం 2) యూదు ప్రపంచం

3) క్రైస్తవ ప్రపంచం 4) హిందూ ప్రపంచం

**94. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి (Security Council)లో ఎన్ని శాశ్వత, తాత్కాలిక సభ్యదేశాలుంటాయి?**

1) 10 శాశ్వత, 15 తాత్కాలిక సభ్యదేశాలు 2) 15 శాశ్వత, 20 తాత్కాలిక సభ్యదేశాలు

3) 5 శాశ్వత, 10 తాత్కాలిక సభ్యదేశాలు 4) 10 శాశ్వత, 10 తాత్కాలిక సభ్యదేశాలు

www.sakshieducation.com

95. కింది వాటిని జతపరచండి

| పార్ట్ –ఎ | పార్ట్ –బి |
| --- | --- |
| 1) సమతా నియమం | ఎ) పన్ను విధానం సరళీకృతమై అందరికి అర్థం అయ్యేటట్లు ఉండటం |
| 2) ఉత్పాదకతా నియమం | బి) పన్నుల ఉత్పత్తిని నిరోధించేటట్లు ఉండటం |
| 3) సౌలభ్య నియమం | సి) ధనికుడు పేదవాడి కంటే ఎక్కువ పన్ను చెల్లించడం |

1) 1–ఎ , 2–బి, 3–సి
2) 1–బి, 2–ఎ, 3–సి
3) 1–సి, 2–బి, 3–ఎ
4) 1–ఎ, 2–సి, 3–బి

96. 'భంగర్' అంటే?

1) శుష్క ప్రదేశం
2) చిత్తోడి మైదానం
3) ఇటీవల కాలంలో ఏర్పడిన మైదానం
4) ప్రాచీన కాలంలో ఏర్పడిన మైదానం

97. 1876 సంవత్సరంలో కలకత్తాలో 'ఇండియన్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించెందెవరు?

1) దాదాబాయ్ నౌరోజి
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) ఎ.ఒ. హ్యూమ్
4) గోపాలకృష్ణ గోఖలే

98. ప్రాచీన ప్రపంచంలో మొట్టమొదటిసారి కాగితం గన్ పౌడర్‌ను ఎవరు కనుగొన్నారు?

1) భారతీయులు
2) సుమేరియన్లు
3) చైనీయులు
4) ఈజిప్షియన్లు

99. కింది వాటిని జతపరచండి

| | |
| --- | --- |
| 1) ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు | ఎ) ఒక నెలవరకు కఠినశిక్ష రూ. 50 జరిమానా విధించే అవకాశం |
| 2) సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు | బి) ఆరు నెలల వరకు కఠినశిక్ష రూ.500 జరిమానా విధించే అవకాశం |
| 3) థర్డ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులు | సి) రెండు సంవత్సరాల కఠినశిక్ష, రూ.2000 జరిమానా విధించే అవకాశం |

1) 1–ఎ , 2–బి, 3–సి
2) 1–సి, 2–బి, 3–ఎ
3) 1–సి, 2–బి, 3–ఎ
4) 1–బి, 2–ఎ, 3–సి

100. మధ్య ఆఫ్రికాలో కిలిమంజరో, ఇటలీలోని విసూవియస్, జపాన్‌లోని ఫ్యూజియామా పర్వతాలను ఏ పర్వతాలకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు?

1) అగ్నిపర్వతాలు
2) అవశిష్ట పర్వతాలు
3) ఖండ పర్వతాలు
4) ముడుత పర్వతాలు

101. ఫ్రెంచి విప్లవ కాలంలో ఏ రాజును ఉరితీశారు?

1) 14వ లూయీ 2) 15వ లూయీ 3) 16వ లూయీ 4) పై ఎవరూ కాదు

102. 1961లో యుగోస్లేవియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో జరిగిన అలీనరాజ్యం మొదటి శిఖరాగ్ర సమావేశంలో ఎన్ని రాజ్యాలు సభ్యులుగా ఉన్నాయి?

1) 15 2) 18 3) 20 4) 25

103. ఆదాయం పెరిగే కొద్దీ పన్ను రేటు కూడా పెరిగితే దాన్ని ఏ పన్ను విధానం అంటారు?

1) అనుపాత పన్ను విధానం 2) పురోగామి పన్ను విధానం
3) తిరోగామి పన్ను విధానం 4) పైవేవి కావు

104. ఆశ్వాన్ డ్యామ్‌ను ఈ నదిపై నిర్మించారు?

1) కాంగో నదిపై 2) ఆరంజీనదిపై
3) జాంబెజీ నదిపై 4) నైలునదిపై

105. తిరోగమిస్తున్న నైరుతి రుతుపవనాలకు మరో పేరు?

1) చక్రవాతాలు 2) టైఫూనులు
3) ఈశాన్య రుతుపవనాలు 4) నైరుతి రుతుపవనాలు

106. సుప్రసిద్ధ ఉత్తర మేరూర్ శాసనం ఎవరి పాలన కాలానికి చెందింది?

1) రెండో పరాంతకుడు 2) మొదటి పరాంతకుడు
3) మొదటి రాజరాజు 4) మొదటి రాజేంద్రుడు

107. రోమన్‌ల కాలంలో ఏ చక్రవర్తి పాలనను స్వర్ణయుగమని పిలుస్తారు?

1) క్లియోపాత్ర 2) అగస్టన్ 3) జులియస్ సీజర్ 4) పైవేవీ కావు

108. చోళుల పరిపాలనలో చెప్పుకోదగిన విశిష్ట లక్షణం ఏది?

1) కేంద్ర పాలన 2) నిరంకుశ పాలన
3) గ్రామ పాలన 4) న్యాయపాలన

109. చరిత్రకారులకు స్వర్గలోకం వంటిదని ఏ నాగరికతను పిలుస్తారు?

1) గ్రీకు నాగరికత 2) పర్షియా నాగరికత
3) చైనా నాగరికత 4) మెసపటోమియా నాగరికత

110. భారత రాష్ట్రపతి రాజ్యసభకు ఎంతమంది సభ్యులను నామినేట్ చేస్తారు.

1) 2 2) 10 3) 12 4) 14

111. కింది వాటిని జతపరచండి

| | |
|---|---|
| 1) అంతర్జాతీయ కార్మిక సంస్థ | ఎ) U.N.I.C.E.F |
| 2) ఆహార వ్యవసాయ సంస్థ | బి) U.N.E.S.C.O |
| 3) ఐక్యరాజ్యసమితి విద్యా శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ | సి) F.A.O |
| 4) అంతర్జాతీయ బాలల సంక్షేమావసర నిధి | డి) I.L.O |

1) 1-ఎ , 2-బి, 3-సి, 4-డి
2) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

112. కింది వాటిలో స్వచ్ఛంద నిరుద్యోగానికి కారణాలేవి?

1) వ్యక్తులు ధనవంతులు కావడం
2) వ్యక్తులు విశ్రాంతిని కోరడం
3) అప్పుడే మార్కెట్లో ఉన్న వేతనాల స్థాయి కంటే చాల పెద్ద వేతనాలు ఆశించడం వల్ల పనిచేయడానికి ఇష్టపడకపోవడం
4) పైవన్నీ

113. ఆఫ్రికాలోని వాయువ్య పీఠభూముల్లో ఉన్న మైదానాలను ఏ విధంగా పిలుస్తారు?

1) ప్రయరీలు 2) పంపాలు 3) సవానాలు 4) డౌనులు

114. గుంటూరు జిల్లాలోని అగ్నిగుండాలు ఏ ఖనిజానికి ప్రసిద్ధిగాంచాయి?

1) వజ్రాలకు
2) రాగికి
3) బాక్సైట్‌కు
4) ఇనుప ఖనిజానికి

115. తిరోగమిస్తున్న రుతుపవనాల వల్ల ఏ ప్రాంతం అత్యధిక వర్షపాతాన్ని పొందుతుంది?

1) కర్ణాటక తీరం
2) కేరళ తీరం
3) గుజరాత్ తీరం
4) తమిళనాడు తీరం

116. 'స్వరాజ్యం నా జన్మహక్కు', దాన్ని సాధిస్తాను అని తిలక్ ఏ సంవత్సరంలో ప్రకటించారు?

1) 1907 2) 1905 3) 1916 4) 1914

117. కింది వాటిలో రాష్ట్రపతికి లేని అధికారమేది?

1) పార్లమెంట్ ఉభయసభలను సమావేశపరచడం
2) పార్లమెంట్ ఉభయసభలను దీర్ఘకాలం వాయిదా వేయడం
3) లోక్‌సభను రద్దుచేయడం
4) రాజ్యసభను రద్దుచేయడం

www.sakshieducation.com

118. కింది వాటిలో మండల పరిషత్ సమావేశాల్లో శాశ్వత ఆహ్వానితులెవరు?

1) జిల్లా కలెక్టర్
2) మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల సర్పంచులు
3) మండల పరిధిలోని అన్ని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల అధ్యక్షులు
4) పైవారందరూ

119. క్రీ.శ. 1980 సంవత్సరంలో అంతర్జాతీయ అభివృద్ధి సమస్యలపై పేద, ధనిక దేశాల మధ్యగల ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడానికి సమన్వయ వ్యూహ రూపకల్పనకు పిలుపునిచ్చిన కమిషన్ ఏది?

1) హంటర్ కమిషన్
2) విల్లి బ్రాంట్ కమిషన్
3) మార్షల్ టిటో కమిషన్
4) హూకర్ కమిషన్

120. కింది వాటిలో మూల ధన వ్యయం కానిదేది?

1) నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యుత్ ప్రాజెక్టులపై చేసే వ్యయం
2) పరిశ్రమలు, జాతీయ రహదారులు నెలకొల్పడానికి చేసే వ్యయం
3) శాంతి సమయంలో సైన్యాన్ని పోషించడానికి అయ్యే వ్యయం
4) యుద్ధ సమయంలో దేశ రక్షణకు చేసే వ్యయం

121. అల్యూమినియంను ఈ ఖనిజం నుంచి తయారుచేస్తారు?

1) బాక్సైట్
2) డోలమైట్
3) అపోటైట్
4) గ్రాఫైట్

122. మూడు అఖిలపక్ష సమావేశాలకు హాజరైన వ్యక్తి ఎవరు?

1) డాక్టర్ అంబేద్కర్
2) గాంధీజీ
3) సరోజినీ నాయుడు
4) పై ఎవరూ కాదు

123. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవనం కాకుండా రాష్ట్రపతికి ఇతర నివాసాలు ఎక్కడున్నాయి?

1) చెన్నై, బెంగళూరు
2) హైదరాబాద్, సిమ్లా
3) కోల్‌కతా, డెహ్రాడూన్
4) చెన్నై, కోల్‌కతా

124. జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను ఎలా ఎన్నుకుంటారు?

1) ఓటర్లతో ప్రత్యక్షంగా
2) జిల్లా సర్పంచ్‌లతో
3) మండల పరిషత్తు అధ్యక్షులతో
4) జిల్లా పరిషత్తుకు ఎన్నుకోబడిన సభ్యులతో

125. ఐక్యరాజ్యసమితి విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటన ఎప్పుడు ఆమోదించారు?

1) నవంబర్ 29, 1949
2) జనవరి 26, 1950
3) డిసెంబర్ 10, 1948
4) డిసెంబర్ 9, 1946

126. రెండుసార్లు ప్రవేశపెట్టిన పంచవర్ష ప్రణాళిక ఏది?
1) 4వ 2) 5వ 3) 6వ 4) 7వ

127. టిబెట్ పీఠభూమి, దక్షిణ అమెరికాలోని బొలీవియా పీఠభూములను ఏ రకమైన పీఠభూమికి ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు?
1) పర్వతాంతర పీఠభూములు 2) అవశిష్ట పీఠభూములు
3) లావా పీఠభూములు 4) పైవేవి కావు

128. సహారా ఎడారిలో నివసించే ఆదిమ జాతి తెగను ఏ విధంగా పిలుస్తారు?
1) బిడొయిన్లు 2) బుష్‌మెన్లు
3) బంటులు 4) హట్టెన్‌టాట్లు

129. భారతదేశంపై తైమూర్ దండయాత్ర ఈ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1315 2) క్రీ.శ. 1398 3) క్రీ.శ 1365 4) క్రీ.శ 1374

130. ఎవరి ఆమోదం లేనిదే పార్లమెంట్ ఆమోదించిన బిల్లులు చట్టాలు కావు?
1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి
3) ఉపరాష్ట్రపతి 4) సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి

131. రాత్రివేళ సైకిల్ ముందు ఏది తప్పనిసరిగా ఉండాలి?
1) బ్రేకులు 2) తెల్లని రిఫ్లెక్టర్ 3) ఎర్రని రిఫ్లెక్టర్ 4) దీపం

132. కింది వాటిని జతపరచండి
1) లోటు బడ్జెట్ ఎ) ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉండటం
2) మిగులు బడ్జెట్ బి) ఆదాయం కంటే వ్యయం తక్కువగా ఉండటం
3) సంతులిత బడ్జెట్ సి) ఆదాయం వ్యయాలు సమానంగా ఉండటం
4) అసంతులిత బడ్జెట్ డి) బడ్జెట్ అసమానంగా ఉండటం
1) 1-ఎ , 2-బి, 3-సి, 4-డి 2) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ 4) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

133. బుష్‌మెన్లు, హట్టెన్‌టాట్లు అనే ఆదిమ జాతి తెగలవారు ఈ ఎడారిలో నివసిస్తున్నారు?
1) సహారా 2) కలహారా 3) అటకామా 4) పెటగోనియా

134. కింద తెలిపిన ఏ ప్రాంతంలో 'లేసులు' తయారవుతాయి?
1) పిఠాపురం 2) వేటపాలెం
3) నర్సాపురం, పాలకొల్లు 4) కొండపల్లి, ఏటికొప్పాక

www.sakshieducation.com

135. జాగీర్దారీ పద్ధతిని రద్దు చేసిన ఢిల్లీ సుల్తాను ఎవరు?

1) ఇల్‌టూట్ మిష్ 2) అల్లా ఉద్దీన్ ఖిల్జీ

3) ఇబ్రహీం లోడి 4) ఫిరోజ్‌షా తుగ్లక్

136. కింది వారిలో ఎవరు జీసస్‌కు శిలువపై మరణ దండన విధించారు?

1) పాంటియాన్ పైలెట్ 2) షార్లేమాన్ 3) కాన్‌స్టాంటైన్ 4) పైవేవి కావు

137. 16వ శతాబ్దంలో యూరప్‌లో ధరల పెరుగుదలకు ప్రధాన కారణం?

1) వెండి ప్రవాహం 2) వలసల పతనం

3) ఆర్థిక సౌభాగ్యం 4) ధనవృద్ధి

138. ఏ రకమైన బిల్లును పునఃపరిశీలనకు పంపే అవకాశం రాష్ట్రపతికి లేదు?

1) భూ సంస్కరణల బిల్లులు 2) కొత్త రాష్ట్రాల బిల్లులు

3) రాష్ట్రపతి పాలన విధింపు బిల్లులు 4) ఆర్థిక సంబంధ బిల్లులు

## సోషల్ (మెథడాలజీ)

139. వ్యవహారిక సత్తావాదం మొదటిగా ఆవిర్భవించిన దేశం

1) బ్రిటన్ 2) చైనా 3) అమెరికా 4) జర్మనీ

140. విద్యార్థిని సంఘ వ్యతిరేక ప్రభావానికి దూరంగా ఉంచడానికి ఎలాంటి బోధన అవసరం

1) అనుభవ పూర్వకమైన జ్ఞానం 2) సహకార భావంతో శిక్షణ

3) సరళ స్వభావ బోధన 4) సామాజిక అధ్యయనం

141. అవగాహనకు చెందని స్పష్టీకరణ ఏది?

1) విచక్షణ చేయడం 2) సంబంధాలు గుర్తించడం

3) సమస్యను విశ్లేషించడం 4) వర్గీకరించడం

142. 'సమాజానికి కుటుంబం పునాది' అనే అంశం ఏ రంగానికి చెందింది?

1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

143. తమంత తాము సత్యాలను అన్వేషించలేని చిన్న పిల్లలు ఈ పద్ధతి ద్వారా ప్రయోజనం పొందుతారు?

1) ఆగమన 2) నిగమన 3) విశ్లేషణ 4) సంశ్లేషణ

144. ఆంధ్రప్రదేశ్‌లోని రెసిడెన్షియల్ పాఠశాలల్లో అనుసరించే పద్ధతి ఏది?

1) సమస్యా పద్ధతి 2) సమస్యా పరిష్కార పద్ధతి

3) పర్యవేక్షితాధ్యయన పద్ధతి 4) వనరుల సమీకరణ పద్ధతి

www.sakshieducation.com

**145.** ఒక విషయానికి సంబంధించిన సామాగ్రి, బోధనోపకరణాలు ఒక ప్రత్యేక పద్ధతి ప్రకారం వినియోగించడానికి ఏర్పాటు చేయడాన్ని ఏమంటారు?

1) గ్రంథాలయం
2) బోధన పరికరాలు
3) అభ్యసన పరికరాలు
4) ప్రయోగశాల

**146.** తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఆచరణలో పెట్టే క్రియాత్మక పథకమే పాఠ్య పథకమని నిర్వచించినవారు?

1) బైనింగ్ అండ్ బైనింగ్
2) బ్లూమ్స్
3) ఎల్.బి. స్టాండ్
4) డ్యూయి

**147.** కోబన్ ప్రకారం వినడం ద్వారా విషయాన్ని ఎంత శాతం గ్రహిస్తాం

1) 63  2) 11  3) 3.5  4) 1.5

**148.** బోధనాభ్యసన ప్రక్రియ జరుగుతున్నపుడు చేసే మూల్యాంకనం ఏది?

1) సమగ్ర మూల్యాంకనం
2) లోపనిర్ధారణ మూల్యాంకనం
3) నిర్మాణాత్మక మూల్యాంకనం
4) సంచిత మూల్యాంకనం

**149.** కాల పరిజ్ఞాన దృక్పథాన్ని ఏ స్థాయిలో అనుసరిస్తున్నారు?

1) ప్రాథమిక స్థాయి
2) ద్వితీయ స్థాయి
3) ఉన్నత స్థాయి
4) ప్రాథమిక నుంచి ద్వితీయ స్థాయి వరకు

**150.** సాంఘిక అధ్యయనాల తరగతిలో దీన్ని నిషేధించారు?

1) రేఖా చిత్రాలు ప్రదర్శించడం
2) ప్రకాశ పఠనం
3) మౌన పఠనం
4) గ్లోబును చూపటం

## సమాధానాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) 2 | 2) 2 | 3) 4 | 4) 2 | 5) 2 | 6) 2 | 7) 1 |
| 8) 1 | 9) 4 | 10) 4 | 11) 3 | 12) 1 | 13) 1 | 14) 3 |
| 15) 2 | 16) 4 | 17) 3 | 18) 2 | 19) 3 | 20) 1 | 21) 3 |
| 22) 1 | 23) 3 | 24) 2 | 25) 4 | 26) 1 | 27) 1 | 28) 2 |
| 29) 3 | 30) 1 | 31) 3 | 32) 3 | 33) 2 | 34) 1 | 35) 3 |
| 36) 1 | 37) 2 | 38) 3 | 39) 4 | 40) 3 | 41) 2 | 42) 4 |
| 43) 3 | 44) 1 | 45) 2 | 46) 1 | 47) 1 | 48) 2 | 49) 3 |
| 50) 4 | 51) 2 | 52) 4 | 53) 1 | 54) 4 | 55) 2 | 56) 3 |

www.sakshieducation.com

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 57) 3 | 58) 3 | 59) 1 | 60) 3 | 61) 1 | 62) 3 | 63) 2 |
| 64) 3 | 65) 3 | 66) 2 | 67) 4 | 68) 1 | 69) 1 | 70) 4 |
| 71) 3 | 72) 2 | 73) 3 | 74) 1 | 75) 1 | 76) 4 | 77) 1 |
| 78) 2 | 79) 1 | 80) 2 | 81) 1 | 82) 3 | 83) 2 | 84) 4 |
| 85) 2 | 86) 4 | 87) 1 | 88) 1 | 89) 4 | 91) 3 | 92) 3 |
| 93) 3 | 94) 3 | 95) 3 | 96) 4 | 97) 2 | 98) 3 | 99) 3 |
| 100) 1 | 101) 3 | 102) 4 | 103) 3 | 104) 4 | 105) 3 | 106) 2 |
| 107) 2 | 108) 3 | 109) 3 | 110) 3 | 111) 3 | 112) 4 | 113) 3 |
| 114) 2 | 115) 4 | 116) 3 | 117) 4 | 118) 4 | 119) 2 | 120) 3 |
| 121) 1 | 122) 1 | 123) 2 | 124) 4 | 125) 3 | 126) 3 | 127) 1 |
| 128) 3 | 129) 2 | 130) 2 | 131) 4 | 132) 1 | 133) 2 | 134) 3 |
| 135) 2 | 136) 1 | 137) 1 | 138) 4 | 139) 3 | 140) 4 | 141) 3 |
| 142) 1 | 143) 2 | 144) 3 | 145) 4 | 146) 3 | 147) 2 | 148) 3 |
| 149) 4 | 150) 2 | | | | | |

www.sakshieducation.com